రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## వికసించిన బ్రహ్మకమలం..ఆకట్టుకున్న పుష్పాలు

**ఘట్‌కేసర్, జూన్ 14, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సినగర్‌లో అరుదైన బ్రహ్మకమలం వికసించింది. పుష్పాలలో ఏడాదికి ఒకేసారి పూసే పువ్వుగా ప్రత్యేకత కలిగి ఉన్నది. ఎన్‌ఎఫ్‌సి కంపెనీ విశ్రాంత ఉద్యోగి అలపాటి మల్లికార్జునరావు ఇంటి ఆవరణలో వివిధ రకాల పువ్వులు, పండ్ల చెట్లను పెంచుతున్నారు. ఆయన ఇంట్లో ఆరు మొక్కలకు అర్ధరాత్రి బ్రహ్మకమలం పుష్పాలు రాత్రి విచ్చుకొని తెల్లవారుఝామున తిరిగి మూసుకుపోయాయి. చీకట్లో వెలుగులు విరజిమ్ముతూ తెలుపు వర్ణంలో పూసిన మొత్తం 34 పుష్పాలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. బ్రహ్మకమలం అంటే బ్రహ్మ కూర్చునే పువ్వు అని అర్థం. హైందవ స ంప్రదాయంలో దీనికి చాలా విశిష్టత ఉందని చెబుతారు. ఈమొక్కపై ఆకులే పుష్పంగా రూపాంతరం చెందడం ప్రత్యేకతగా చెబుతారు. ఈఅరుదైన పుష్పం ఆయన ఇంటి ఆవరణలో పెంచిన మొక్కలకు పూయడం తమకు ఆనందంగా ఉందని మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఇరుగుపొరుగు జనం వచ్చి బ్రహ్మకమలాలను చూసి పరవశించిపోయారని కొందరు పూజలు చేశారని, ప్రతి సంవత్సరం ఇక్కడ పుష్పాలు విరగబూస్తున్నాయని తెలిపారు.

## బిజెపిలో చేరిన మర్పల్లి మండల నాయకులు

**వికారాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:**
మర్పల్లి మండలం దామస్తాపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మండల అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీని వీడి బిజెపిలో చేరారు. చేవెళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్‌రెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు అమలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రాజీవ్ యువవికాసం పేరుతో యువత ను, నిరుద్యోగుల ను మోసం చేస్తుందని, రైతు రుణమాఫీ పూర్తి చేయకుండానే రైతాంగాన్ని నీరుగార్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అని ఎద్దేవాచేశారు. కళ్యాణలక్ష్మి పథకానికి అదనంగా తులం బంగారం ఇవ్వడంలేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో బిజెపి వైపే తెలంగాణ ప్రజానీకమంతా చూస్తున్నారని అన్నారు. బిజెపిలో చేరినవారిలో గోవర్ధన్‌రెడ్డి, విశాల్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జితేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు శాంతుకుమార్ యాదవ్, గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

## పంటల సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**ఘట్‌కేసర్, జూన్ 14, ప్రభాతవార్త:**
రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని డైరక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్, అంకుశాపూర్‌లలో రైతులకు పంటల సాగుపై అధికారులు అవగాహన కల్పించారు. రైతులు సాగుఖర్చులు తగ్గించుకోవాలని, యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. కూరగాయల సాగు ఎక్కువగా చేయాలని పంటలలో అధిక దిగుబడుల కోసం నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి రశీదులను తప్పనిసరిగా భద్రపరుచుకోవాలని తెలిపారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పచ్చధనంతో ఆరోగ్యం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి చంద్రకళ, పిజెటిసియు శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుధారాణి, మండల వ్యవసాయాధికారిణి లావణ్య, ఏఈఓ జగదీష్, రైతులు గోపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశ్, అవుషాపూర్ జరిగిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ నరేందర్‌రెడ్డి, సురేశ్, మాజీ సర్పంచ్ దొంకెన బిక్షపతిగౌడ్, సొసైటీ డైరక్టర్ జిల్లాల పోచిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అయిలయ్య, నాయకులు మచ్చేంధర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రామాయణం వీధి నాటకం..

**-రూ.4 లక్షలు విరాళం ఇచ్చిన సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు**



నాటక సభ్యులతో నర్సింహారెడ్డి

**దుద్యాల్, జూన్ 14, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హకీంపేట్‌లో నిర్వహించిన రామాయణం వీధినాటకం శనివారం ఉదయంతో ముగిసింది. ఐదు రాత్రులుగా సాగిన ఈ నాటకానికి విశేష స్పందన వచ్చిందని నాటక సభ్యులు, నాటకోపాధ్యాయుడు వెంకటయ్యగౌడ్ తెలిపారు. ఈ వీధినాటకానికి అయ్యే పూర్తి ఖర్చులు గ్రామానికి చెందిన సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, నరసింహారెడ్డిలు తన తండ్రి బాల్‌రెడ్డి జ్ఞాపకార్థంగా రూ.4 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈసందర్భంగా నాటక సభ్యులందరికీ నరసింహారెడ్డి సన్మానంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో, పల్లెల్లో వీధినాటకాలు అంటే పూర్వం ఎంతో ఆదరణ ఉండేదని, సినిమాలు రావడంతో వాటిని పూర్తిగా మరచిపోయే దశకు చేరిందన్నారు. కానీ మళ్లీ గ్రామాల్లో పూర్వ వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రామంలో వీధినాటకాన్ని ఆడించేందుకు ప్రోత్సహించామన్నారు. గ్రామాల్లో వీధి నాటకాలు ఆడడం ద్వారా గ్రామానికి ఎంతోమేలు చేకూరుతుందని అన్నారు. గ్రామంలో మహిళలు, యువకులు, వృద్ధులు ఎంతో ఆసక్తితో ఈ రామాయణం వీధినాటకాన్ని వీక్షించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ము నుముందు ఇలాంటి వీధినాటకాలు గ్రామంలో ఆడాలని అందుకు మావంతు సహాయసహకారాలు ఉంటాయని గుర్తుచేశారు. చివరిరోజు కావడంతో నాటకాన్ని తిలకించడానికి గ్రామస్థులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన పేదలకు అన్యాయం..

**-బిఆర్ఎస్ ఎస్టీ సెల్ తాలూకా అధ్యక్షుడు రాజునాయక్**

**దుద్యాల్, జూన్ 14, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నాణ్యనాయక్ తండాలో బిఆర్ఎస్ ఎస్టీ సెల్ తాలూకా అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని విమర్శించారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో అధికారపార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్ల ం కట్టబెట్టడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పక్షపాత ధోరణి వీడాలని నిజమైన అర్హుల ను ఎంపిక చేయాలన్నారు. వర్షాకాలం ప్రారంభమై రైతులంతా రైతుభరోసా కోసం ఎదురుచూస్తున్నారని, సత్వరమే రైతుభరోసా నిధుల ం విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.

## సాకేత్ భూ సత్వ గేటు వద్ద నిర్వాసితుల ధర్నా




సాకేత్ భూసత్వ గేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నివాసితులు

**మేడ్చల్, జూన్ 14, ప్రభాతవార్త:**
సాకేత్ భూసత్వలో నివసిస్తున్న అపార్ట్‌మెంట్, విల్లాల నివాసితులు తమకు పూర్తి స్థాయి వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ వెంచర్ గేట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. సుమారు 200 మంది నివాసితులు ర్యాలీగా బయలుదేరి ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సాకేత్ ప్రణామం ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరంగారావు, వల్లభేంద్రరెడ్డి మాట్లాడుతూ ఫ్లాట్స్, విల్లాలు మాయమాటలు చెప్పి అమ్మారని, కొనుగోలు చేసిన సమయంలో చెప్పిన సౌకర్యాలు, వసతులు ఇప్పటివరకు సమకూర్చలేదని ఆరోపించారు. సాకేత్ బిల్డర్ అసంపూర్తి పనులు చేసి అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లను, ఫేస్1 లోని విల్లాలను అప్పగించారని తెలిపారు. ఈ విషయంపై రేరా కోర్టుకు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి ఏప్రిల్ 11 న నివాసితులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఆ తీర్పులో 60 రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించగా బిల్డర్ ఖర్చులేని చిన్నచిన్న పనులు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. తమ వద్ద వసూలు చేసిన నిర్వహణ డబ్బులకు లెక్కలు చెప్పాలని, ఇచ్చిన హామీ మేరకు వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం తదితర పనులు పూర్తిచేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భూ సత్వా విల్లాల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తమకు మంచినీటి సౌకర్యం, కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని, మున్సిపల్ నీటి సౌకర్యం ఇస్తామని చెప్పి రూ.75 వేల నుంచి రూ.1 లక్ష వరకు వసూలు చేసి కలుషిత నీటిని ఇస్తున్నారని ఆరోపించారు. విల్లాలు, అపార్ట్‌మెంట్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉంటున్నాయని, మురుగునీటిని శుద్ధిచేయకుండా వదిలివేస్తున్నారన్నారు. దీనితో నివాసితులు అనారోగ్యం బారిన పడుతున్నారని చెప్పారు. శాశ్వత కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, హెచ్‌యండిఏ నిబంధనల మేరకు పనులు పూర్తిచేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామకృష్ణంరాజు, సురేఖా రాజకుమార్, అరుణాచలం, సవిత, ఉష తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులపై నిఘా కరువు..!

**-తూతూమంత్రంగా తనిఖీలు**
**-రెచ్చిపోతున్న అక్రమార్కులు**
**-పట్టించుకోని వ్యవసాయశాఖ అధికారులు**



తుల్జాభవాని ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు(ఫైల్)

**ధారూరు, జూన్ 14, ప్రభాతవార్త:**
పంట దిగుబడికి ప్రధానంగా విత్తనం మూలం. విత్తనం గట్టిదైతే దిగుబడి పెరుగుతుంది. కానీ కొంతమంది అర్హతలేని వ్యక్తులు నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపులు, అలాగే లేబుల్‌లేని నకిలీ ఎరువుల విక్రయాలు రైతుల ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. సరైన నిఘా లేకపోవడంతో నకిలీ ఎరువులు యథేచ్ఛగా మార్కెట్‌లోకి వస్తున్నాయని, వాటిని కొనుగోలుచేసి నష్టపోతామేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. అనేక చోట్ల వ్యవసాయంపై సరైన అవగాహనలేని వ్యక్తులు ఫర్టిలైజర్ షాపులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరు రైతులకు సరైన సలహాలు ఇవ్వడం దేవుడెరుగు, కానీ అధిక ధరలను రైతుల దగ్గర వసూలు చేస్తూ రైతుల నడ్డివిరుస్తున్నారు. పంటలకు అవసరమైన ఎరువులకు బదులుగా నాసిరకం లేదా అధిక ధరలకు ఎరువులు అంటగట్టడంవంటివి చేస్తున్నారు. కొన్ని చోట్ల లైసెన్సులు లేకుండానే షాపులు నడుపుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.

**-నిఘా లేదు...చర్యలు లేవు..**
నకిలీఎరువులపై వ్యవసాయశాఖ అధికారులనిఘా కొరవడిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో తనిఖీలు తూతూమంత్రంగా తనిఖీలు చేపట్టడం, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాలతో నకిలీదందా పెరిగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు వేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో నకిలీ ఎరువుల బెడద తమకు మరింత భారాన్ని మోపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా ధారూర్ మండలకేంద్రంలో గతంలో తుల్జాభవాని ఫర్టిలైజర్ దుకాణంలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు తనిఖీలుచేశారు. తనిఖీల్లో పిసిలేని పత్తిప్యాకెట్లు గుర్తించారు. అనంతరం వాటిని మండల వ్యవసాయ అధికారికి అప్పగించారు. కానీ ఇప్పటివరకు దుకాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలకు వస్తే మండల వ్యవసాయ అధికారి లేకపోవడం గమనార్హం. మరి ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

**విత్తనాలకొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**
ప్రభుత్వ గుర్తింపు, ప్రభుత్వ ముద్ర ఉన్న విత్తన ప్యాకెట్లు మాత్రమే కొనుగోలుచేయాలి. ప్యాకెట్లపై విత్తన తయారీ తేదీ, గడువు, ముగింపు తేదీ ఉండాలి. గ్రామాల్లో కొత్త వ్యక్తులు తిరుగుతూ అమ్మే విత్తనాలు, సందుల్లో కుప్పలుగా పోసి విక్రయించే విత్తనాలు కొనకూడదు. కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి. దుకాణదారుడు కొత్త విత్తనాలు, కొత్త రసాయన మందులు అంటగట్టాలని ప్రయత్నిస్తే నిరాకరించాలి. నకిలీ ఎరువులు లేదా అనుమానాస్పద విక్రయాలు చేసినట్లు కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

## సారవంతమైన చెరువు మట్టిని నిర్మాణానికి వాడటం సిగ్గుచేటు



విలువైన చెరువు మట్టిని నిర్మాణానికి వినియోగించిన దృశ్యం

**నవాబుపేట, జూన్ 14, ప్రభాతవార్త:**
కొనలేని తయారు చేయలేని సారవంతమైన చెరువుమట్టిని దుర్వినియోగం చేయడం సిగ్గుచేటని పరిశీలకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడేందుకు వీలుగా చెరువు మట్టిని నిస్సారవంతమైన నేలల్లో పోసుకోవడాని కల్పించిన సదవకాశాన్ని అదునుగా తీసుకుని బంగారంలాంటి మట్టిని ఇష్టారాజ్యంగా వాడుకోవడం మండలంలో రివాజుగా మారిందని, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో బోధపడటంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. రైతు పొలాలకు తరలించడంతో రైతులకు పుష్కలంగా పంటలు పండుతాయని తద్వారా మనుషులకు ఆహారం లభిస్తోందని ఆలాంటి మట్టిని వెంచర్లకు, బేస్‌మెంట్ బరంతి నింపడానికి వాడటమంత నీచమైన పని మరొకటి ఉండదని వారంటున్నారు. సాధారణమట్టిని వినియోగించాల్సిన వాటికి విలువైన చెరువు మట్టిని వాడటం సముచితం కాదని సూచిస్తున్నారు. ఇటీవల రైతు పేరిట చెరువు మట్టి తరలింపుకోసం సంబంధిత అధికారులు వద్ద అనుమతులు తీసుకుని మండల కేంద్రం సమీపంలో నిర్మిస్తున్న నిర్మాణం బెస్‌మెట్ బరంతి నింపడానికి తరలించడం ఎంతవరకు సమంజసమని పలువురు అన్నారు. ఎన్ని డబ్బులు పెట్టినా లభించని మట్టిని అధికారుల కళ్లుగప్పి దుర్వినియోగం చేయడం దురదృష్టకరం. గతంలో వార్త కథనానికి స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపడంతో పిడికెడుమట్టి తరలించడానికి కూడా సాహసించడం లేదు. దీంతో చెరువుమట్టిని రైతులపేరిట అనుమతులు పొంది దుర్వినియోగం చేయడం ప్రారంభించారు. ఈ విషయంపై కూడా నిఘా పెంచాలని పరిశీలకులు భావిస్తున్నారు. విలువైన చెరువు మట్టి కేవలం పంటపొలాలకే వినియోగించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మట్టి తరలింపుతో కొందరికి విరివిగా డబ్బులు రావడంతో అధికారుల కల్లుగప్పి ఈ విధంగా చెరువు మట్టిని తరలించి సొమ్ము చేసుకుటున్నారు. సంబంధిత అధికారులు కూడా రైతులకు నిజంగానే చెరువు మట్టి అవసరాన్ని క్షుణంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని, అనుమతులు పొంది దుర్వినియోగం చేసినట్లయితే చర్యలు తీసుకోవాలని పరిశీలకులు కోరుతున్నారు. మండలంలో అధికంగా ప్రధాన రోడ్డు సమీపంలో ఉన్న కేశవపల్లి చెరువులోనే ఈ విధంగా మట్టిని తరలిస్తున్న నేపథ్యంలో ఈ చెరువుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం చాలా ఉంది.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**-ఎంపి ఈటల రాజేందర్**



పిస్తా హౌజ్‌ను ప్రారంభిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, జూన్ 14, ప్రభాతవార్త:**
కేవలం ధనార్జన కోసం కాకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని మేడ్చల్ చెక్‌పోస్టులో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌజ్ రెస్టారెంట్‌ను శనివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జ్ వజ్రేష్‌యాదవ్‌తో కలిసి ఎంపి ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెస్టా రెంట్‌లు, హోటళ్ల ఏర్పాటువ్యవస్థ పెరిగిపోతున్నదని ఈ తరుణంలో హోటళ్ల యాజమానులు ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఇటీవలకాలంలో కొన్ని రెస్టారెంట్‌లల్లో బయటపడిన పలు విషయాలు ప్రజలు భయపడేవిధంగా ఉన్నాయని అన్నారు. అలాకాకుండా మంచి ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు విక్రంరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్, మాజీ జెడ్పిటిసి శైలజావిజయేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, నాయకులు కృష్ణా గౌడ్, హేమలతారెడ్డి, ప్రేమ్‌దాస్, అర్జున్‌బాబు, దశరథ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, సాయిపేట శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న బుద్దుల జంగయ్య

**జిల్లేడు చౌదరి గూడెం, జూన్ 14, ప్రభాతవార్త:**
అర్హులైన పేదవాలందరికీ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ బుద్ధుల జంగయ్య అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శాఖ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పూర్తిస్థాయిలో అమలు పరచడంలో విఫలమైంతుంది అని ఆరోపించారు. పేదలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు పూర్తిస్థాయి అమలుపరచడంలో విఫలమైందని పెర్కోన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొందరికే అమలవుతుందని, 500కే గ్యాస్ కొందరికి అమలు అవుతుందని తెలిపారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సెంటు భూమిలేని కుటుంబాలలో మహిళలకు సంవత్సరానికి రూ. 12వేలు ఇస్తామని కొందరికే పరిమితం చేశారని అన్నారు. రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని మాట తప్పారని అన్నారు. నేడు ఇందిరమ్మ ఇల్లు కొందరికే పరిమితం చేస్తున్నారని తెలిపారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు .అనంతరం నూతన కమిటీని ఎన్నుకొన్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా లింగం, సహాయ కార్యదర్శిగా కురువ రాజు, కార్యవర్గ సభ్యులుగా కె.జంగయ్య, కె.చంద్రయ్య, రమేష్, కమిటీ సభ్యులుగా భీమయ్య, బుచ్చయ్య, మల్లమ్మ, మణెమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యుల అరెస్ట్

**-పదికిలోల గంజాయితో పాటు కారు, 2బైకులు 5సెల్‌ఫోన్‌లు స్వాధీనం**

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 14, ప్రభాతవార్త:**
గంజాయి రవాణాచేస్తూ అధికధరకు విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్టుచేసి వారివద్ద నుండి పదికిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిఐ రవి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముందస్తు విశ్వసనీయ సమాచారం మేరకు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు చెంగిచెర్ల చెరువు సమీపంలో రోడ్డుపై వాహనాల తనిఖీచేపట్టగా నగరంలోని సఫిల్ గూడకు చెందిన వేముల జాన్ (29) ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులు ఈసిఐఎల్‌కు చెందిన మోహన్ వెంకట్ (29), చెంగిచెర్లకు చెందిన మనీష్ ఉపాధ్యాయ్ (26), విశాల్ (21), మౌలాలికి చెందిన రవితేజ (27)లు గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా గంజాయి రవాణాచేస్తూ నగరంలోని పలు ప్రాంతాల్లో అధిక ధరకు విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నట్లు తెలిపారు. ఒడిశాలోని కోరాపూట్ జిల్లా సుంకీ గ్రామానికి చెందిన జైనామా అనే వ్యక్తి నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయించేందుకు యత్నించగా చెంగిచెర్ల వద్ద పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో పట్టుబడినట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన గంజాయి 10కిలోల 440గ్రాములు ఉందని పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తంలించి విచారించగా ఒడిశా ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నగరశివారులో చిన్న చిన్న ప్యాకెట్లలో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసులకు తెలిపారు. పట్టుబడిన నిందితుల నుండి గంజాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు వారి వద్ద నుండి కారుతోపాటు రెండు బైకులు, 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఐదుగురు నిందితులు వేముల జాన్, మోహన్ వెంకట్, మనీశ్ ఉపాధ్యాయ, విశాల్. రవితేజలపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి విక్రయదారుడు జైనామా పరారీలో ఉన్నాడని తర్వలో పట్టుకుంటామని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సిఐ రవి తెలిపారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా..

**షాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:**
ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై రెవెన్యూ అధికారులు శనివారం కొరడా ఝుళిపించారు. ఈసందర్భంగా షాబాద్ తహసీల్దార్ అన్వర్ షాబాద్ మండలం హైదరాబాద్ రెవెన్యూ పరిధిలోని 8 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి జెసిబి సహాయంతో కూల్చివేసినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 8లో 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో కొందరికి అసైన్ చేశామన్నారు. రోడ్డు వైపు ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేసి, వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అక్రమంగా నిర్మించిన కట్టడాలపై జిల్లా కలెక్టర్, చేవెళ్ల ఆర్డిఓ ఆదేశాల మేరకు కూల్చివేశామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు ఎవరు నిర్మించినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## చిన్న పిల్లల హెల్త్ క్యాంప్

**షాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:**
పుట్టిన ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో ఆలోచన, జ్ఞాపకశక్తి, భాషాసమస్య పరిష్కార నైపుణ్యాలను తెలుసుకోవడానికి స్క్రీనింగ్ చేయడం ఎంతో ఉపయోగం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేవెళ్ల స్వామి తెలిపారు. షాబాద్ మండలపరిధిలోని చందనవెల్లిగ్రామంలో శనివారం మైక్రోసాఫ్ట్ సహకారంతో యునైటెడ్‌వేఆఫ్‌హైదరాబాద్, చందనవల్లి విడిసి అడ్వైజరీకమిటీ సభ్యులసహకారంతో పిల్లలకు హెల్త్‌క్యాంప్ నిర్వహించారు.

## అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్**



**కేశంపేట జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేదురువల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం భవనం నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులను ప్రారంభించిన భాస్కర్ గౌడ్. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అందరికీ సమ న్యాయం జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, నాయకులు వెంకట్ రెడ్డి, దిద్దెల ముత్యాలు, దిద్దెల జంగయ్య, కసాబ్ రాజేందర్, సిల్వేరు మల్లయ్య, కోడిగంటి యాదయ్య, పట్నం జంగయ్య, బోడ మల్లేష్, అశోక్, సిల్వేర్ చంద్రయ్య, ఆంజనేయులు, ఆకుల రామకృష్ణ, దిద్దెల బాలస్వామి, గుండమోని జానయ్య, బైండ్ల శివ, బైండ్ల భూషణ్, సద్దిగంజి వంశీ, దిద్దెల సురేష్, రజనీకాంత్, మేస్త్రి కృష్ణయ్య, మరియు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సమన్యాయం : ఎంపీడీవో కిష్టయ్య



**కేశంపేట జూన్ 12 ప్రభాతవార్త :**
కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎంపీడీవో కిష్టయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిష్టయ్య మాట్లాడుతు మండల పరిధిలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం నియమించిన నిబంధనలు పాటించి నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, షాద్ నగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ. అమేర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త శ్రీశైలం, దిద్దెల జంగయ్య, వెంకట్ రెడ్డి, ఖాజా పాషా, ముత్యాలు, సిల్వర్ చంద్రయ్య, అజహర్, రాజేందర్, శబుద్దీన్, సిల్వర్ రవికుమార్ కావాలి యాదయ్య, దిద్దెల యాదయ్య, తరుణ్, ఎరుకల ప్రవీణ్, సురామోని శేఖర్, సాయిలు, బాలక్రిష్ణ, నాయకులు , గ్రామస్తులు గ్రామానికి చెందిన గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




మాట్లాడుతున్న దళిత ప్రజా సంఘాల నాయకులు

**కొడంగల్ రూరల్, జూన్ 14 (ప్రభాతవార్త):** దళితులపై దాడి చేసిన వారిని, రైతుల పొలాల్లో నుంచి అక్రమంగా, దౌర్జన్యంగా రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కొడంగల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు వెంకటయ్య, ఉప్పలి మల్కయ్య, శ్రీనివాస్, కొత్తూర్ చంద్రయ్య, రమేష్‌బాబు, దస్తప్ప మాట్లాడుతూ తాండూర్ మండలంలోని బెల్కటూర్‌లో దళిత యువకుడి పెళ్లి భరత్‌లో అగ్రకులస్తులు దాడికి పాల్పడం హేయమైన చర్య అన్నారు. మే 18న దాడి జరిగినా ఇప్పటి వరకు పోలీసులు చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. అదే విధంగా కొడంగల్ నియోజకవర్గంలోని పర్సాపూర్, రేగడిమైలారం గ్రామాల్లో రైతుల పొలాల్లో నుంచి అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మప్ప, దప్పు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ సభ్యులు ఐక్యమత్యంగా ఉండాలి

**కొడంగల్ రూరల్, జూన్ 14 (ప్రభాతవార్త):**
వీరశైవలింగాయత్ సభ్యులు ఐక్యమత్యంగా ఉండాలని సభ్యులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక శ్రీ జగద్గురు నిరంజన మఠంలో వీరశైవ సమాజం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగం శాంత్‌కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్‌ను పట్టణ పురోహితుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 16న మహబూబ్‌నగర్‌లో నిర్వహించే శ్రీ ఆది జగద్గురు పంచాచార్య, యుగమానోత్సవం, శ్రీ బసవేశ్వర జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో వీరశైవలింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల వీడ్కోలు వేడుక



ఫేర్‌వెల్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు (పాటలు పాడుతున్న అనిల్

**ఘట్‌కేసర్, జూన్ 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని ఆరోరా కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని 3వ సంవత్సరం విద్యార్థులు చివరి ఏడాది పూర్తిచేసుకున్న విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి కొవ్వొత్తులతో వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా గాయకుడు చింతల అనిల్ పాడిన గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. చివరి సంవత్సరంలో విద్యార్థులు నేర్చుకున్న నడవడిక, క్రమశిక్షణపై తమ అనుభవాలను తెలియజేశారు. తమకు చదువుతో పాటు సంస్కారం నేర్పించిన అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆటపాటలతో ఇలాంటి విద్యార్థి జీవితం తిరిగి రాదని వారు పేర్కొంటూ సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను ముగించారు.

## అభివృద్ధి పనులను జీర్ణించుకో లేక ప్రభుత్వంపై అపనిందలా

**-కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం**

**-చింతకుంటపల్లిలో బీఆర్ఎస్ నేతలవి చిల్లర వేషాలు**

**కేశంపేట జూన్ 13 ప్రభాతవార్త:**
సర్పంచ్ పదవిని అడ్డుపెట్టుకొని చెరువు లోని మట్టిని అక్రమంగా వ్యాపారస్తులకు అమ్ముకున్న ఘనుడివని, నీలాంటి వాళ్లకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక అర్హత, హక్కులు లేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. శనివారం కేశంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ, చింతకుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రమేష్ యాదవ్ ఇటీవల గ్రామంలోని సర్వే నెంబర్ 98లోని ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నేతలు కబ్జా చేశారని ఆరోపణలు గుప్పించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి రమేష్ వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. సర్పంచ్ పదవిని అడ్డుపెట్టుకొని చెరువులోని మట్టిని రూ. 4.50,000 (నాలుగు లక్షల 50 వేల రూపాయలకు) అమ్ముకున్న ఘనుడు రమేష్ అని, నీలాంటి వాళ్లు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. వందల టిప్పర్ల మట్టిని అమ్ముకొని అక్రమంగా సొమ్ము చేసుకున్న విషయాన్ని త్వరలో గ్రామస్తుల ముందు ఉంచుతామని హెచ్చరించారు.



చింతకుంటపల్లిలోని ప్రభుత్వ భూమికి పెన్సన్ వేసిన విషయం కేవలం రైతులకు సంబంధించిన విషయమని, దానిని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టి రాజకీయం చేయాలనుకోవడం అవివేకం అన్నారు. అనవసర రాజకీయాలు మానుకొని, రమేష్ యాదవ్ తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేష్ రెడ్డి, బీసా కర్ణాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, హరిశ్వర్ రెడ్డి, నాగేశ్వర్, నరేందర్ రెడ్డి, చితకుంట పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, రైతులు చంద్రయ్య, బాలాజీ, లింగం, మహేష్, షేరు, అజీమ్, సిద్ధయ్య, శేఖర్, యాదయ్య, కేశంపేట్ మండల పరిధిలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన ముచ్చింతల గ్రామస్తులు

**శంషాబాద్ జూన్ 14, ప్రభాతవార్త :**
ముచ్చింతల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఆ గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు విద్యాశాఖ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి. అక్షయపాత్ర స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులను శనివారం కలసి వినతి పత్రాలు అందజేశారు. రాజేంద్రనగర్ మహేశ్వరం నియోజకవర్గాల సరిహద్దుల్లో ఉన్న ముచ్చింతల గ్రామంలో మై హోం సమస్త వారు నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి ఇచ్చారని తెలిపారు. రెండు నియోజకవర్గాలకు చెందిన దాదాపు 800 మంది విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలకు వస్తున్నారని వివరించారు. పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడానికి అవసరమైన హంగులు ఏర్పాటు చేసేందుకు సహకరించాలని రాష్ట్ర విద్యాశాఖ మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని కలిసి విన్నవించారు. పాఠశాలకు అవసరమైన అదనపు తరగతి గదులతో పాటు విద్యార్థులకు సైన్స్ ల్యాబ్. కంప్యూటర్లు. మంచినీటి వసతి. మరుగుదొడ్ల నిర్మాణం. ప్రకృతి పర్యవనాన్ని అందమైన పార్కుగా రూపొందించడం కోసం సహకరించాలని కోరారు. అదేవిధంగా అక్షయపాత్ర



స్వచ్ఛంద సేవ సంస్థ వారిని కలిసి విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలని కోరినట్లు వివరించారు. వారిని కలిసిన వారిలో శంషాబాద్ మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ముచింతల గ్రామం మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య. మాజీ ఎంపీటీసీ వడ్డే చంద్రయ్య. మాజీ ఉపసర్పంచ్ గండు రాజు. లక్ష్మయ్య. రాఘవేందర్. శివశంకర్. కృష్ణ బిజెపి. కాంగ్రెస్. టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వెళ్లి వినీతిపత్రం అందజేశారు.

## వయోధికుల హక్కుల చట్టాన్ని అమలు చేయాలి

**ఘట్‌కేసర్, జూన్ 14, ప్రభాతవార్త:** వయోధికుల హక్కుల చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని టాస్కా నాయకులు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోధికుల హక్కుల పరిరక్షణకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో వయోధికుల హక్కుల చట్టం రూపొందించడం జరిగిందని చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధులు పోషించుకోలేని స్థితిలో ఉన్న వారికి వారి పిల్లలు భరణం చెల్లించాలని, వృద్ధుల ఆస్తిపై వారికి సంపూర్ణ అధికారం ఉన్నదని, వృద్ధులు గౌరవప్రదమైన జీవితం ప్రసాధించేందుకు ప్రభుత్వాలు పూనుకోవాలన్నారు. దేశాభివృద్ధికి పునాధులు వేసిన వృద్ధులకు ఆర్‌టీసీ బస్సులో 50 శాతం రాయితీ కల్పించాలని, కరోనా సమయంలో రద్దు చేసిన రైల్వే ప్రయాణంలో వృద్ధులకు రాయితీలు పునరుద్దరించాలని, బ్యాంకులో, పోస్టాఫీసులలో వృద్ధులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని, వృద్ధులకు రేషన్ కార్డు ద్వారా ఇంటింటికి మొబైల్‌వ్యాన్ ద్వారా చిరుధాన్యాలు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డు, బెడ్స్ ఏర్పాటు చేయాలని, వయోధికులకు కంటి అద్దాలు, చేతి కర్రలు ఉచితంగా ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అనంతరం ఘట్‌కేసర్ మున్సిపల్ ఆఫీస్, ప్రభుత్వ వైద్యశాల, తహసీల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ల ముందు వయోధికుల హక్కులపై అవగాహన కల్పించేందుకు టాస్కా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో టాస్కా




కార్యక్రమంలో మాట్లాడుతున్న టాస్కా నాయకులు

రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.వెంకట్‌రాంరెడ్డి, ఎస్.లక్ష్మారెడ్డి, ఘట్‌కేసర్ మండల అధ్యక్షులు తోట రంగయ్య, కార్యదర్శులు బత్తుల మల్లారెడ్డి, పి.యాదిరెడ్డి, కొర్రెముల సుప్రబాత్‌గౌన్‌షిప్ నుంచి బంగారి రాజయ్య, కార్యదర్శి ఆళవందాన్ వేణుమాధవ్, కాచవానిసింగారం టాస్కా కార్యదర్శి పృథ్వీరాజ్‌గౌడ్, నారపల్లి నుంచి జి.వి.రాజిరెడ్డి, ఎన్ఎఫ్‌సీనగర్ నుంచి బి.సోమయ్య, చౌదరిగూడ నుంచి జగదీశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, జి.పోచిరెడ్డి, పి.యాదిరెడ్డి, ఎ.నాగరాజు, ఎస్.సోమయ్య, కొట్టి మల్లయ్య, చుక్కల నర్సయ్య, ఎం.రాజనర్సు, టి.శ్రీనివాస్, టి.రాజ్‌కుమార్, బి.మునిందర్‌రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మహూర్తం



పోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముహూర్తం చేసిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారుల దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 14, ప్రభాతవార్త**
పోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని ముహూర్తం చేసి లబ్దిదారులకు మంజూరు ప్రొసిడింగ్స్ పత్రాలను అందజేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని పోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వారు ముగ్గులు పోసి ముహూర్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయటం జరిగిందని, వారికి ప్రొసిడింగ్స్ పత్రాలను అందజేసినట్లు వారు తెలిపారు. అర్హులైన మంజూరు పొందిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల మాజీ వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు డి.వెంకటేశ, బి.జగన్నాధం, వెంకటరమణారెడ్డి, దామోదర్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రుక్మారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హనుమంతరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపికలు

**..రెండు మండలాల ఎంఇఓలు కమలాకర్ భాగ్యమణి**

**శామీర్‌పేట, జూన్ 14, ప్రభాతవార్త**
తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌లో నాల్గవ తరగతి విద్యార్థుల ప్రవేశాల కోసం మండల స్థాయిలో విద్యార్థులను ఎంపికలు నిర్వహిస్తున్నట్లు శామీర్‌పేట మండల ఎంఇఓ కమలాకర్, మూడుచింతలపల్లి మండల ఎంఇఓ ఎ.భాగ్యమణి తెలిపారు. ఈ నెల 17న శామీర్‌పేట మండల మినీస్టేడియంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల విద్యార్థులకు, అదే విధంగా ఈ నెల 18న మూడు చింతపల్లి మండల మినీస్టేడియంలో ఆ మండల పరిధిలోని విద్యార్థులకు ఎంపిక కోసం పోటీలు నిర్వహించటం జరుగుతుందని ఎంఇఓలు వేరువేరుగా పేర్కొన్నారు. నాల్గవ తరగతి విద్యార్థులు ఎంపిక పోటీల్లో పాల్గొనాలని వారు సూచించారు. 1సెప్టెంబరు2016నుంచి 31ఆగస్టు2017 మధ్యలో జన్మించిన వారు ఈ పోటీలకు ఎంపికలకు అర్హులని వారు అన్నారు. ఆయా మినీస్టేడియంలో జరిగే మండల స్థాయి ఎంపిక పోటీలకు వచ్చే విద్యార్థులు పుట్టిన తేదీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, బోనాఫైడ్, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు, 5 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు వెంట తీసుకుని రావాలన్నారు. 17న శామీర్‌పేట మినీస్టేడియంలో ఎంపికలకు ఉదయం 9గంటలకు విద్యార్థులు హాజరు కావాలని ఎంఇఓ కమలాకర్ పేర్కొన్నారు. 17న మూడుచింతలపల్లి మండల మినీస్టేడియంలో ఉదయం 9.30గంటలకు జరిగే ఎంపిక పోటీలకు విద్యార్థులు సర్టిఫికెట్స్‌తో పాల్గొనాలని ఎంఇఓ ఎ.భాగ్యమణి పేర్కొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం


**: మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్**



మోత్కుపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరైన రూ, 264000, రూపాయాల చెక్కులను లబ్దిదారులకు అందజేస్తున్న మాజీ సర్పంచ శ్రీనివాస్‌గౌడ్,

**కోట్‌పల్లి, జూన్ 14, ప్రభాతవార్త;** సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరంలాంటిదని మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరైన చెక్కులను తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ అదేశాల మేరకు నాల్గురు లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఇందులో మల్ల రాములుకు, రూ, 110000, లక్ష్మీపూరం వెంకట్‌రెడ్డి, రూ, 60000, పగిడ్యాల జూనియర్ పాండురంగారెడ్డి, రూ, 60000, మర్దన్‌పల్లి జగన్‌రెడ్డికి రూ, 34000, రూపాయాల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందన్నారు. వేలాది పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రతి ఏటా సీఎం సహయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పి, నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు,

### మాజీ డిప్యూటీ సిఎం రాజయ్యను కలిసిన వెంకటేశ్



మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్యను కలిసిన వెంకటేశ్

**ఘట్‌కేసర్, జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి టి.రాజయ్యను ఘణాపూర్ మాజీ సర్పంచ్ పావని భర్త-బీఆర్ఎస్‌పార్టీ నాయకులు చిలుగూరి వెంకటేశ్ కలిశారు. హైదరాబాద్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి వచ్చిన రాజయ్య ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ దత్తాత్రేయనగర్ చౌరస్తాలోని వెంకటేశ్ కార్యాలయానికి వచ్చారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్యను మర్యాద పూర్వకంగా వెంకటేశ్ శాలువాతో సన్మానించారు. కాళేశ్వరం కమీషన్‌పై కేసీఆర్‌ను విచారించగా కమిషన్ అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ సరైన సమాధానం చెప్పారని రాజయ్య పేర్కొన్నారు. గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు వేముల శరత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## 17న క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

**ఘట్‌కేసర్, జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం ఈనెల 17న మండల స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ వి.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపికలు జరుగుతాయని 3వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈప్రవేశానికి తేదీ 01 సెప్టెంబర్ 2016 నుంచి 31 ఆగష్టు 2017 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులవుతారని పేర్కొన్నారు. బోనాఫైడ్ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రొగ్రెస్‌కార్డు, 5 పాస్‌పోర్ట్ పోటోలతో ఉదయం 9:30 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. ఇతర వివరాలకు పిడి శ్రీరాములు సెల్ 9640501084కు సంప్రందించాలని, ఈనెల 15లోపు టిజిఎస్ఎస్. తెలంగాణ. జిఓవి. ఇన్ ద్వారా ధరఖాస్తు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని ఎంఇఓ తెలియజేశారు.

## జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**ఘట్‌కేసర్, జూన్ 14, ప్రభాతవార్త:**
జాతీయ హండ్‌బాల్ పోటలకు ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లోని మహేంద్రాహిల్స్ తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రి కళాశాల క్రీడాకారులు ఎంపిక అయ్యారు. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ స్వర్ణలత అభినందించారు. ఈనెల 18 నుంచి 22 వరకు బీహార్ హండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 47వ హెచ్ఎఫ్ఐ జూనియర్ గర్ల్స్ జాతీయ హండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు నావాడ కుంటినగర్‌లోని మోడ్రన్ ఇంగ్లీష్ స్కూల్ ఆవరణలో జరుగుతాయని కోచ్ పద్మిని గుప్త తెలిపారు. ఈపోటీలలో పాల్గొనే క్రీడాకారులు 1 జనవరి 2006 నుంచి 31 డిసెంబర్ 2009 మధ్య జన్మించి ఉండాలని ఆమె సూచించారు.

### యంనంపేట్‌లో అంబేద్కర్ విగ్రహం పాక్షికంగా ధ్వంసం



పోచారం మున్సిపల్ యంనంపేట్ గ్రామ చౌరాస్తాలోగల అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న స్టీల్ రాడ్లను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 14, ప్రభాతవార్త:** పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని యంనంపేట్ గ్రామ ప్రధాన చౌరాస్తాలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ఫినిషింగ్ రాడ్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న స్టీల్ రాడ్లను తొలగించడంతో పాటు విగ్రహానికి ఉన్న కళ్లజోడ్లను సైతం తొలగించి విగ్రహ ధ్వంసానికి ఒడిగట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ బీజేపీ సినీయర్ నాయకుడు పత్తెపు పాండురాజు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మున్సిపల్ అధ్యక్షుడు మీసాల రాజేశ్‌లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ధ్వంసానికి యత్నించిన వ్యక్తులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు పోలీసులను కోరారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

### టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన మహిపాల్‌రెడ్డి



టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా టిపిసిసి నూతన ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 14, ప్రభాతవార్త**
టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను టిపిసిసి నూతన ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి దన్యవాదాలు తెలియజేశారు. శనివారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌కు చెందిన పీసరి మహిపాల్‌రెడ్డి (టిపిసిసి నూతన జనరల్ సెక్రటరీ) ఇటీవల టిపిసిసి కార్యవర్గంలో అవకాశం కల్పించటంతో నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వెళ్లి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఆయన దన్యవాదాలు తెలియజేశారు. టిపిసిసిలో యువతకు ప్రాధాన్యత ఇవ్వటం సంతోషంగా ఉందని గతంలో ఎన్ఎస్‌యుఐలో, యూత్ కాంగ్రెస్‌లో, అదే విధంగా టిపిసిసి కార్యదర్శిగా పనిచేయటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేయటం జరుగుతుందని టిపిసిసి నూతన జనరల్ సెక్రటరీ పీసరి మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## శామీర్‌పేటలో ఘనంగా దర్గా ఉర్సు



శామీర్‌పేట దర్గాలో ఉర్సు ఉత్సవం సందర్భంగా ప్రార్థనలు చేసిన ముస్లీం సోదరుల దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 14, ప్రభాతవార్త**
శామీర్‌పేటలో సయ్యద్ జలాలుద్దీన్ ముల్తానీ బాబా దర్గా ఉర్సు ఉత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం రాత్రి శామీర్‌పేటలోని దర్గా ఉర్సు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శామీర్‌పేట దర్గా ఉర్సు సందర్భంగా నగరం నుంచి ఊరేగింపుగా సందల్ వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా శామీర్‌పేటలోని ముస్లీంలు, చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడ సందల్ రావటం జరిగినట్లు, దర్గాలో బాబాకు చాదర్ కప్పి ముస్లీం మత సోదరులు ప్రార్థనలు చేశారు. దర్గా వద్ద ఉర్సు సందర్భంగా ఖవ్వాలి కార్యక్రమాన్ని నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. దీనిలో ముస్లీం మత పెద్దలు, తెలంగాణ ఉద్యమకారులు ఎండి అఫ్జల్‌ఖాన్ దర్గా నిర్వాహకులు మమ్మద్ హాజి, మజీద్ ఇమామ్ ఇమ్తియాజ్ అహ్మద్, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ మమ్మద్ ముజీబుద్దీన్, నాయకులు సమీయుద్దీన్, షఫియుద్దీన్, ఎండి ఇర్ఫాన్, ఎండి నిసార్‌అహ్మద్‌ఖాన్, నజామ్, ఒవైసీ అహ్మద్‌ఖాన్, ఎండి అజ్మత్, ఎండి ఉబేద్, సోయబ్, ఎండి జానీ, ఎండి ఆరీఫ్, చాంద్‌పాష, షేక్‌సాజిద్, అహ్మద్‌పాష, ఎండి ఇలియాస్, బుర్కి వెంకటేశ, వంగ నర్సింహ్మారెడ్డి, అంజిరెడ్డి, ఎండి నసీర్, ఎండి ఖదీర్, ఎండి సమీ, తదితరులు పాల్గొన్నారు.